

శిబిరంలో నేత్ర పరీక్షలు చేయించుకుంటున్న సినీ నటుడు అలీ

బుల్లితెర కార్మికుల కోసం ఉచిత కాటరాక్ట్ ఆపరేషన్ శిబిరం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పేద బుల్లితెర కార్మికుల కోసం యాంకర్ సుమ కనకాల, తెలుగు టెలివిజన్ డిజిటల్ మీడియా టెక్నీషియన్స్, వర్కర్స్ ఫెడరేషన్, మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ సంయుక్తా ధ్వర్యంలో యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో శుక్రవారం ఉచిత నేత్ర కాటరాక్ట్ వైద్య శిబిరాన్ని శుక్రవారం సినీనటుడు అలీ ప్రారంభించారు. చెన్నైకి చెందిన శంకర్ నేత్రాలయ వైద్య బృందం కార్మికులకు పరీక్షలు నిర్వహించి, అద్దాలు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కాటరాక్ట్ సమస్య ఉన్న వారిని చెన్నైకి తీసుకెళ్లి ఆపరేషన్‌లు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ పేద కార్మికులకు బాసటగా నిలిచేందుకు యూనియన్‌లు, ఫెడరేషన్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేష్, ప్రధానకార్యదర్శి పి.విజయ్‌కుమార్, కోశాధికారి కెన రేందర్‌రెడ్డి, ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబల సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు రమేష్, సంపత్, సలహాదారులు పి.మురళి, నర్సింగ్‌రావు, శరత్ పాల్గొన్నారు.

అనాథ చిన్నారుల కోసం లైబ్రరీ

ఇరుగుపొరుగు వారి నుంచి సేకరించి, ఏర్పాటు చేసిన ఏడో తరగతి విద్యార్థిని

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): అనాథ పిల్లలకు కూడా విజ్ఞానాన్ని అందించాలనే తపనతో ఏడో తరగతి విద్యార్థిని గ్రంథాలయాన్ని స్థాపించింది. ఇరుగుపొరుగు, తోటి విద్యార్థుల నుంచి సేకరించిన వందలాది పుస్తకాలతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న అకర్షణ సతీష్ యూసుఫ్‌గూడ శిశు, మహిళా సంక్షేమ శాఖలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం ఆ శాఖ డైరెక్టర్ నిర్మల క్రాంతి ప్రారంభించారు. ఇలా సేకరించిన పుస్తకాలతో ఆకర్షణ సతీష్ హైదరాబాద్, తమిళనాడులో తొమ్మిది గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది.



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర శిశు మహిళాభివృద్ధి శాఖ డైరెక్టర్ నిర్మల క్రాంతి, హెచ్‌పీఎస్ విద్యార్థిని ఆకర్షణ సతీష్



ఎల్లో రిబ్బన్ రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సినీనటి రాశీ సింగ్, నటుడు శివ, డాక్టర్ వీమీ బింద్రా తదితరులు

3న నెక్లెస్ రోడ్డులో ఎల్లో రిబ్బన్ రన్-2024

పంజాగుట్ట, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొదటిసారిగా ఎండోమెట్రియోసిస్ వ్యాధిపై అవగాహన కల్పించడానికి మార్చి 3న నెక్లెస్ రోడ్డులో 5 కిలోమీటర్(టైండ్), 3, 5 కిలోమీటర్ల (ఫన్ రన్) రన్ జరుగనుంది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ రన్‌లకు సంబంధించిన పోస్టర్‌ను, టీషర్టులను బీజేపీ విమెన్ పాలసీస్ విభాగం జాతీయ ఇన్‌చార్జి, ఫ్యూచరిస్టిక్ సిటీస్ ప్రెసిడెంట్ కరుణా గోపాల్, సినీనటి రాశీసింగ్, నటుడు శివ కందుకూరి, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ వీమీ బింద్రా, గైనకాలజిస్టులు డాక్టర్ సి.అర్చనారెడ్డి, డాక్టర్ శ్వేత ఆవిష్కరించారు. మధుమేహం, ఉబ్బసంలాగానే సాధారణంగా వచ్చే వ్యాధి ఎండోమెట్రియోసిస్ అని డాక్టర్ వీమీ బింద్రా అన్నారు. సగటున 10 మంది మహిళల్లో ఒకరు, దేశంలో సుమారు 4.2 కోట్ల మంది మహిళలు ఈ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతితో సమావేశమైన కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

దీన్‌దయాళ్‌నగర్ నుంచి ఏబీఎన్ వరకు రోడ్డు పూర్తి చేయండి : వెల్దండ వెంకటేష్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్‌లోని దీన్‌దయాళ్‌నగర్ నుంచి ఏబీఎన్ వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన డిప్యూటీ కమిషనర్ ప్రశాంతితో సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న పనులపై చర్చించారు. పలు బస్తీల్లో గతంలో రోడ్ల నిర్మాణాలు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారని ఆయన తెలిపారు.


ఆన్‌లైన్‌లో నగదు పంపుతానని మోసం

యుసుఫ్‌గూడ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): బ్యాంకుకు వచ్చిన వ్యక్తి నుంచి నగదు తీసుకుని ఆన్‌లైన్‌లో పంపుతానని ఓ యువకుడు మోసానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మధురానగర్ కాలనీలో నివాసం ఉంటున్న విశాంత్‌రెడ్డి గత నెల 28వ తేదీ ఎల్లారెడ్డిగూడలోని స్టేట్ బ్యాంకుకు వెళ్లాడు. లక్ష రూపాయలు డిపాజిట్ చేసే సమయంలో పక్కనే ఉన్న ఇంటిపల్లి రామారావు అనే వ్యక్తి తనకు డబ్బిస్తే ఆన్‌లైన్‌లో నగదు పంపుతానని చెప్పాడు. అంతేకాకుండా విశాంత్‌రెడ్డి సమక్షంలోనే ట్రాన్స్‌ఫర్ చేశాడు. తనకు డెబిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. కానీ విశాంత్‌రెడ్డికి క్రెడిట్ అయినట్లు మెసేజ్ రాలేదు. సర్వర్ సమస్య ఉన్నట్లుంది. సాయంత్రానికి క్రెడిట్ అవుతుందని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన విశాంత్‌రెడ్డి లక్ష నగదును రామారావుకు ఇచ్చాడు. మరునాడు రామారావు స్వయంగా ఫోన్‌చేసి సర్వర్ సమస్య ఉంది, సాయంత్రానికి క్రెడిట్ అవుతుందని చెప్పాడు. ఐనా తన అకౌంట్‌లో డబ్బు పడకపోవటంతో తను మోసపోయానని గుర్తించి, విశాంత్‌రెడ్డి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉంది.

సర్‌ప్లస్ కరెంట్ ఉంది.. కోతలు విధిస్తే చర్యలు

- విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- ప్రజల ఫోన్ కాల్స్‌కు స్పందించాలి
- వేసవి సమీక్షలో సిబ్బందితో డీఈలు

రాష్ట్రంలో రెండువేల మెగావాట్ల సర్‌ప్లస్ విద్యుత్ ఉన్నదని, అధికారులు, సిబ్బంది ఎవరైనా అకారణంగా కరెంటు కట్‌చేస్తే చర్యలు తప్పవని డీఈలు హెచ్చరించారు. కరెంటు కోతల వదంతులపై సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ సంస్థ సెంట్రల్ సర్కిల్‌లోని సైఫాబాద్, సోమాజిగూడ, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లోని తదితర సబ్‌స్టేషన్ల పరిధిలోని ఏఈలు, సబ్‌ఇంజనీర్లు ఇతర సిబ్బందితో డీఈలు తమతమ కార్యాలయాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిలో కరెంట్ కోతలు ఉండొద్దని, డిమాండ్‌కు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.



సమీక్షా సమావేశంలో సిబ్బందికి సూచనలిస్తున్న విద్యుత్ ఉన్నతాధికారులు

ఖైరతాబాద్/ పంజాగుట్ట, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మింట్‌కాంపౌండ్‌లోని డీఈ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మెట్రోజోన్ సీజీఎం నర్సింహస్వామి, సెంట్రల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బ్రహ్మం, సైఫాబాద్ డివిజన్ డీఈ హేమచంద్ర, టీఎస్ ఎస్పీడీసీఎల్ గ్రీన్‌ల్యాండ్స్ విభాగం డీఈ సుధీర్ కుమార్ విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అవసరమైతే చిన్నచిన్న మరమ్మతుల కోసం ముందే వినియోగదారులకు సమాచారం అందించి, వీలైనంత త్వరగా ముగించాలని సూచించారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి అవసరమైన పనులు చేపట్టాలని కోరారు. వేసవిలో అవసరం మేరకు లోడ్ సిద్ధం చేసి ఉంచాలని, అవసరమైనచోట్ల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎవరైనా అకారణంగా కరెంటు తీసేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఈ వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవద్దన్నారు. 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని, ఈ బాధ్యత ఏఈలపై, విద్యుత్ సిబ్బందిపై ఉందన్నారు.

- మింట్‌కాంపౌండ్‌లో జరిగిన సమావేశంలో ఏడీఈ శ్రీరాములు, సైఫాబాద్ ఏఈ కిశోర్ కుమార్, సోమాజిగూడ ఏఈ సాయిరెడ్డి, సీబీడీ ఏడీఈ ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.
- గ్రీన్‌ల్యాండ్స్ విభాగం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రీన్‌ల్యాండ్ ఏడీఈ కిషోర్ కుమార్, సనత్‌నగర్ ఏడీఈ అమర్నాథ్, సెంట్రల్ బ్రేక్ డౌన్(సీబీడీ) ఏడీఈ చరణ్‌సింగ్, గ్రీన్‌ల్యాండ్ ఏఈ నందన్, బేగంపేట ఏఈ మధుసూదన్, ఎస్ఆర్ నగర్ ఏఈ మురళీధర్, సనత్‌నగర్ ఏఈ శేఖర్, ఎర్రగడ్డ ఏఈ రంజాన్, మోతీనగర్ ఏఈ వేణు, బోరబండ ఏఈ సాయితేజ, సీబీడీ ఏఈలు శ్రీనివాస్, మదన్ మోహన్, గ్రీన్ ల్యాండ్, బేగంపేట, ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డ, మోతీనగర్, బోరబండ, తదితర ప్రాంతాలకు చెందిన 59 మంది ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ) సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే...

- డీఈ, గ్రీన్‌ల్యాండ్, సుధీర్ కుమార్: 9491067488
- ఏడీఈ, గ్రీన్‌ల్యాండ్, కిషోర్ కుమార్: 9440812841
- ఏడీఈ, సనత్‌నగర్, అమర్నాథ్: 9440812842
- ఏడీఈ, సీబీడీ, గ్రీన్‌ల్యాండ్, చరణ్‌సింగ్ : 9440812852
- ఏఈ, గ్రీన్ ల్యాండ్, నందన్ : 9440812874
- ఏఈ, సనత్‌నగర్, శేఖర్: 9440812861
- ఏఈ, ఎస్ఆర్ నగర్, మురళీధర్: 9440812866
- ఏఈ, మోతీనగర్ వేణు: 9440812867
- ఏఈ, ఎర్రగడ్డ, రంజన్ : 9440812869
- ఏఈ, బోరబండ, సాయితేజ : 7382616092
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ గ్రీన్‌ల్యాండ్, 9490619712/040-23431069
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ బేగంపేట : 9490619716/040-23433306
- ఫ్యూజ్‌ఆఫ్ కాల్ ఎస్ఆర్‌నగర్: 9490619714/040-23431156
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ సనత్‌నగర్: 9490619718/040-23431149
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఎర్రగడ్డ : 8333923726/040-23431392
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ మోతీనగర్: 8333923726/040-23431391
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ బోరబండ: 7382199836/040-23431266

27న గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం

నల్లకుంట, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఈనెల 27న ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయగాన సభలో జరుగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరాం, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ అధికారులు హాజరవుతారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వెయ్యిమంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. జర్నలిస్టులు 15 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని వారు పేర్కొన్నారు.



రహమత్‌నగర్ చికెన్ సెంటర్ గల్లీలో మూడు రోజుల క్రితం జలమండలి సిబ్బంది మ్యాన్‌హోల్స్ నుంచి పూడిక, వ్యర్థాలను తొలగించి అక్కడే వేశారు. ఆ వ్యర్థాలపై నుంచి వాహనాలు వెళ్తుండడంతో మట్టి రహదారిపై పేరుకుపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యర్థాలను వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

\- వెంగళరావునగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి)

'మాక్స్'కు స్థలాలు కేటాయించాలి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లిలో ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీలో జాప్యాన్ని నివారించి టీఎన్జీవో గచ్చిబౌలి మాక్స్ హౌసింగ్ సొసైటీకి స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, ప్రధాన కార్యదర్శి తూము అశోక్‌రెడ్డిల ప్రతినిధి బృందం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన మంత్రి సానుకూలంగా స్పందించారని వారన్నారు. సంఘం నేతలు జి.సూర్యకళ, ఎస్.వేణుగోపాలస్వామి, కె.యాదగిరి, కె.లక్ష్మణ్‌కుమార్, డి.పవన్‌కుమార్, ఝాన్సీరాణి, ఝాన్సీ లక్ష్మీబాయి, రామనాధచెట్టి, స్వర్ణకుమారి, జయసేనారెడ్డి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలి

అంబర్‌పేట, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న గ్రంథపాలకుల ఉద్యోగాలను భర్తీ చేయాలని తెలంగాణ గ్రంథాలయ సంఘం నేతలు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు తెలంగాణ గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్.లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి చేగోని రవికుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయ సంఘం సభ్యులు మంత్రిని శుక్రవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.



మాట్లాడుతున్న వీసీ నర్సింహారెడ్డి, వేదికపై రెక్టార్, రిజిస్ట్రార్

ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలను వాయిదా వేయండి

- జేఎన్‌టీయూ వీసీకి వినతి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): బీఫార్మసీ, ఎంఫార్మసీ గ్రాడ్యుయేట్లకు ఇండస్ట్రీలో డిమాండ్ ఎక్కువగా ఉన్నందున, తమ కళాశాలల్లో బోధనా సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని పలు ఫార్మసీ కాలేజీల యాజమాన్య ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలతో జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొన్ని కళాశాలల చైర్మన్లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. నిబంధనలకు అనుగుణంగా బోధనా సిబ్బందిని నియమించుకునేందుకు మరో రెండువారాల గడువు ఇవ్వాలని, నియామకాలు పూర్తయ్యే వరకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ(ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీలను వాయిదా వేయాలని వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డికి విజ్ఞప్తి చేశారు. వీసీ మాట్లాడుతూ.. యాజమాన్యాల సూచనలను, ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. సమావేశంలో యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఆడిట్ సెల్ అధికారులు తారాకళ్యాణి, రవీంద్రరెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.



ఓరియంటేషన్ శిక్షణలో నర్సులు

నిలోఫర్‌లో నర్సులకు ఓరియంటేషన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): నిలోఫర్ ఆస్పత్రిలో కొత్తగా విధుల్లో చేరిన నర్సులకు ఓరియంటేషన్ శిక్షణను శుక్రవారం నిర్వహించారు. దాదాపు 192 మంది నర్సులు కొత్తగా ఆస్పత్రిలో చేరినట్లు సూపరింటెండెంట్ ఉషారాణి తెలిపారు. రోగులకు అందించాల్సిన సేవలు, చికిత్స అంశాలపై అవగాహన కల్పించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, పీడియాట్రిక్ నర్సింగ్ కేర్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, నర్సింగ్ అధికారి స్వరూప, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీ కోర్సుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బర్కత్‌పుర, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ సంస్థ డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈనెల 29వ తేదీలోపు ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 7893141797లో సంప్రదించాలని ఆమె కోరారు.

క్రైస్తవుల సమస్యలను పరిష్కరించండి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం రాష్ట్రంలో క్రైస్తవులపై 18 సంఘటనలు జరిగాయని, ఇవి పునరావృతం కాకుండా చూడాలని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పలువురికి విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సంపత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ భరత్‌రెడ్డి, జాన్ కెనడీల ఆధ్వర్యంలో యునైటెడ్ ఇండియన్ క్రిస్టియన్ జేఏసీ జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్, దళిత క్రైస్తవ దండోరా నాయకులు కాశీ సతీష్, పీటర్ తదితరులు శుక్రవారం ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసి తమకు జరుగుతున్న అన్యాయాలపై వివరించారు. జొన్నాడ గ్రామంలో చర్చి ముందున్న రోడ్డు విషయమై కొందరు మత సంబంధమైన వ్యక్తులు వచ్చి చర్చిని ధ్వంసం చేశారని, సభ్యులపై దాడికి పాల్పడ్డారని గుర్తుచేశారు. కందుకూరులో ఇద్దరు పాస్టర్లను అమానుషంగా కొట్టిన విషయం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు అన్యాయం జరగడంపై విచారించి, నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇక మీదట క్రిస్టియన్లపై దాడులు జరగకుండా చట్టాలను కఠినతరం చేయాలని కోరారు. ఇందులో క్రైస్తవ సంఘాల పెద్దలు ముల్కల భాస్కర్, సరోజ, పలు చర్చిల పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు ఉన్నారు.



ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో కాంగ్రెస్ నేత సంపత్‌రెడ్డి, తదితరులు

పోలీసు విధులు గర్వకారణం

టీఎస్ఎస్‌పీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా

యుసుఫ్‌గూడ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరి భద్రత కోసం సమాజంలో శాంతి కోసం నిరంతరం పోలీసులు శ్రమిస్తుంటారని, పోలీసు విధులు గర్వకారణం అని టీఎస్ఎస్‌పీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా అన్నారు. యూసుఫ్‌గూడలోని ప్రథమ పటాలంలో శుక్రవారం ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వాతిలక్రా మాట్లాడుతూ పోలీసు బాధ్యత ఎంతో గర్వకారణమైనదని, మనం వేసే ప్రతి అడుగూ సమాజ శ్రేయస్సు కోసమేనని, ఇందు కోసం ఎన్ని రకాల ఆటంకాలు ఎదురైనా వెనుకంజ వేయకూడదని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ బాధ్యతలను గుర్తెరిగి, విధులను నిర్వర్తించాలన్నారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులుగా నియమితులైన సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్‌పీ డీఐజీ సిద్ధిఖి, యూసుఫ్‌గూడ ప్రథమ పటాలం కమాండెంట్ పి.మురళీకృష్ణ, అడిషనల్ కమాండెంట్ నరేందర్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్స్ కేపీ.సత్యనారాయణ, బి.జవహర్‌లాల్, ఆర్ఐలు ధర్మారావు, శంకర్, జాఫర్, రవీందర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ఆ ప్రొఫెసర్‌పై విచారణకు కమిటీ

- ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పీజీ విద్యార్థినులతో అనుచితంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జేఎన్‌టీయూ ప్రొఫెసర్‌పై విచారణకు ఆదేశిస్తూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కమిటీ సమావేశంలో సభ్యులుగా ఉన్న ప్రొఫెసర్లు కృష్ణమోహనరావు, సుప్రీతి, రజిని, మంజులవాణి పాల్గొన్నారు. ప్రొఫెసర్‌పై ఆరోపణలు చేసిన విద్యార్థుల్లో కొందరిని పిలిపించిన కమిటీ సభ్యులు వారు ఇచ్చిన ఆధారాలను పరిశీలించినట్లు తెలిసింది. కాగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రొఫెసర్ వ్యక్తిగత సెలవులో ఉన్నందున, సోమవారం తర్వాత మరోమారు సమావేశం కావాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు.

మనూ పీహెచ్‌డీ ప్రవేశాల గడువు పెంపు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని పీహెచ్‌డీ పార్ట్‌టైం కోర్సుల్లో ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును మార్చి8 వరకు పొడిగించినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వనజ తెలిపారు. బిజినెస్ మేనేజ్‌మెంట్, స్కూల్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ, జర్నలిజం కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 25న ముగుస్తున్న తరుణంలో పలు విజ్ఞప్తుల అనంతరం గడువును పెంచామని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ లేదా 62077 28673లో సంప్రదించాలని ఆమె సూచించారు.

రైతు పోరాటాన్ని తీవ్రం చేస్తాం

- 26న జాతీయ రహదారులపై ట్రాక్టర్లు, వాహనాలతో ర్యాలీ
- రైతు, ప్రజా సంఘాల నేతల వెల్లడి

రాంనగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రైతుపోరాటాన్ని తీవ్రం చేయనున్నట్లు పలు రైతు, ప్రజాసంఘాల నేతలు వెల్లడించారు. రైతుల పోరాటాన్ని అణచివేతకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులను చైతన్యం చేయనున్నట్లు వారు తెలిపారు. రైతుల నిరసన స్థలంలో రైతు ట్రాక్టర్లను పోలీసులు ధ్వంసం చేశారని వారు ఆరోపించారు. యువరైతు శుభకరన్‌సింగ్‌ను కేంద్ర, హరియాణా రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేయడాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్‌మోర్చా (ఎస్‌కెఎం), కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య పార్కు వద్ద ఆ ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి, హరియాణా సీఎంలపై హత్యా నేరం మోపాలని, రైతాంగ ఉద్యమంపై నిర్బంధాన్ని ఆపాలని, కనీస మద్దతు ధరల చట్టం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్‌మోర్చా (ఎస్‌కెఎం) రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, కన్వీనర్లు ఉపేందర్‌రెడ్డి, మామిడాల భిక్షపతి, జక్కుల వెంకటయ్య, ఝాన్సీ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు, సీఐటీయు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌లు మాట్లాడారు. రైతులను చంపి, గాయపరిచినందుకు పంజాబ్, హరియాణా ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుల కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. పాడైన 100 ట్రాక్టర్ల మరమ్మతు ఖర్చులు చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 26న జాతీయ రహదారులపై ట్రాక్టర్లు, వాహనాలతో ర్యాలీలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఆందోళనలో పార్టీలకతీతంగా రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మూడ్ శోభన్, బొంతు రాంబాబు, చుక్కయ్య, బ్రహ్మం, జగన్, పద్మ, అరుణ, వెంకటేష్, మహేష్, రాహుల్ పాల్గొన్నారు.



కేంద్రం, హరియాణా ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ప్రజా సంఘాల నేతలు

వాణిజ్య సంస్థలపై దాడులు

- 156 చోట్ల తనిఖీలు, 221 సిలిండర్ల స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పౌరసరఫరాల శాఖ ఏడు సర్కిళ్ల అధికారులు వాణిజ్య సంస్థలపై శుక్రవారం ఆకస్మికంగా దాడులు చేశారు. నగరంలోని 156 చోట్ల తనిఖీలు నిర్వహించి 221 గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్ఓ రమేష్ తెలిపారు. మలక్‌పేటలోని ఏడుచోట్ల తనిఖీలు నిర్వహించి 14 సిలిండర్లు, యాకుత్‌పురాలో 30 చోట్ల తనిఖీలు.. 30 సిలిండర్లు, చార్మినార్‌లో 11 చోట్ల తనిఖీలు.. 20 సిలిండర్లు, నాంపల్లి, మెహిదీపట్నం ఏరియాల్లో 28 చోట్ల తనిఖీలు.. 41 సిలిండర్లు, అంబర్‌పేటలో 20 చోట్ల తనిఖీలు.. 37 సిలిండర్లు, ఖైరతాబాద్‌లో 27 చోట్ల తనిఖీలు.. 32 సిలిండర్లు, బేగంపేటలో 18 చోట్ల తనిఖీలు.. 23 సిలిండర్లు, సికింద్రాబాద్‌లో 15 చోట్ల తనిఖీలు నిర్వహించి 24 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్ఓ తెలిపారు.



సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

నాంపల్లి దర్గాలో వేణుగోపాలస్వామి ప్రత్యేక పూజలు



చాదర్‌ను తీసుకువెళుతున్న వేణుగోపాలస్వామి

బౌద్ధనగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న వేణుగోపాలస్వామి శుక్రవారం చారిత్రాత్మకమైన నాంపల్లిలోని యూసుఫ్‌బాబా దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా నిర్వాహకులు ఆయనకు దర్గా సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. పూజా సామగ్రి, గంధం కలశంతో వేణుగోపాలస్వామి ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం సమాధుల మీద ప్రత్యేక చాదర్‌లను, పూలమాలలను సమర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి మాట్లాడుతూ యూసుఫ్‌బాబా దర్గా హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిందని, పన్నెండుశాతం రిజర్వేషన్ ఇస్తానన్న కేసీఆర్ ముస్లింలను మోసం చేసి ఓట్లు దండుకున్నారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమయపాలన లేకుండా మంచినీటి సరఫరా

రోడ్లపై వృథాగా పారుతున్న మంచినీరు

బౌద్ధనగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ మేడిబావిలో జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో మంచినీరు వృథాగా పోతున్నది. దీనికి సిబ్బంది సమయపాలన లేకుండా మంచినీటి సరఫరా చేయటమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. మేడిబావి, గ్రంథాలయం, తదితర ప్రాంతాల్లో రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా చేస్తుంటారు. ఒక్కోరోజు అర్ధరాత్రి రెండు గంటలకు, తెల్లవారుజామున, మధ్యాహ్నం, రాత్రిళ్లు సమయపాలన లేకుండా నీటిని వదులుతున్నారని, గంటపాటు సరఫరా చేయాల్సిన నీరు రెండు, మూడుగంటల పాటు వదలటంతో మంచినీరు రోడ్లపై వృథాగా పోతుందన్నారు. అసలే వేసవికాలం రావటంతో జలమండలి సిబ్బంది నిర్లక్ష్యంగా మంచినీటిని వృథా చేయటంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దేవాలయాలపై పది శాతం పన్ను హేయమైన చర్య

- తెలంగాణ ధార్మిక పరిషత్ కన్వీనర్ సూర్యప్రకాష్



తార్నాక, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలపై పది శాతం పన్నును విధించడం హేయమైన చర్య అని తెలంగాణ ధార్మిక పరిషత్ కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సనాతన ధర్మాన్ని రక్షించే హిందూ దేవాలయాలపై పన్నులు విధించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఇటువంటి చర్యలు దేశ కీర్తిప్రతిష్ఠలకు విఘాతం కల్గిస్తాయని మండిపడ్డారు. దేవాలయాలపై విధించిన పది శాతం పన్నును అక్కడి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో సనాతనధర్మాన్ని పరిరక్షించే మేధావులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు

ఆ ప్రొఫెసర్‌పై విచారణకు కమిటీ

- ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): పీజీ విద్యార్థినులతో అనుచితంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జేఎన్‌టీయూ ప్రొఫెసర్‌పై విచారణకు ఆదేశిస్తూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కమిటీ సమావేశంలో సభ్యులుగా ఉన్న ప్రొఫెసర్లు కృష్ణమోహనరావు, సుప్రీతి, రజిని, మంజులవాణి పాల్గొన్నారు. ప్రొఫెసర్‌పై ఆరోపణలు చేసిన విద్యార్థుల్లో కొందరిని పిలిపించిన కమిటీ సభ్యులు వారు ఇచ్చిన ఆధారాలను పరిశీలించినట్లు తెలిసింది. కాగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రొఫెసర్ వ్యక్తిగత సెలవులో ఉన్నందున, సోమవారం తర్వాత మరో మారు సమావేశం కావాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు.

మనూ పీహెచ్‌డీ ప్రవేశాల గడువు పెంపు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని పీహెచ్‌డీ పార్ట్‌టైం కోర్సుల్లో ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును మార్చి 8 వరకు పొడిగించినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వనజ తెలిపారు. బిజినెస్ మేనేజ్‌మెంట్, స్కూల్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ, జర్నలిజం కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 25న ముగుస్తున్న తరుణంలో పలు విజ్ఞప్తుల అనంతరం గడువును పెంచామని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ లేదా 62077 28673లో సంప్రదించాలని ఆమె సూచించారు.



సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

వాణిజ్య సంస్థలపై దాడులు

- 156 చోట్ల తనిఖీలు, 221 సిలిండర్ల స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పౌరసరఫరాల శాఖ ఏడు సర్కిళ్ల అధికారులు వాణిజ్య సంస్థలపై శుక్రవారం ఆకస్మికంగా దాడులు చేశారు. నగరంలోని 156 చోట్ల తనిఖీలు నిర్వహించి 221 గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్ఓ రమేష్ తెలిపారు. మలక్‌పేటలోని ఏడుచోట్ల తనిఖీలు నిర్వహించి 14 సిలిండర్లు, యాకుత్‌పురాలో 30 చోట్ల తనిఖీలు.. 30 సిలిండర్లు, చార్మినార్‌లో 11 చోట్ల తనిఖీలు.. 20 సిలిండర్లు, నాంపల్లి, మెహిదీపట్నం ఏరియాల్లో 28 చోట్ల తనిఖీలు.. 41 సిలిండర్లు, అంబర్‌పేటలో 20 చోట్ల తనిఖీలు.. 37 సిలిండర్లు, ఖైరతాబాద్‌లో 27 చోట్ల తనిఖీలు.. 32 సిలిండర్లు, బేగంపేటలో 18 చోట్ల తనిఖీలు.. 23 సిలిండర్లు, సికింద్రాబాద్‌లో 15 చోట్ల తనిఖీలు నిర్వహించి 24 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్ఓ తెలిపారు.



ఉచిత కాటరాక్ట్ శిబిరంలో నేత్ర పరీక్షలు ప్రారంభిస్తున్న సినీ నటుడు అలీ

బుల్లితెర కార్మికుల కోసం

ఉచిత కాటరాక్ట్ ఆపరేషన్ శిబిరం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పేద బుల్లితెర కార్మికుల కోసం యాంకర్ సుమ కనకాల, తెలుగు టెలివిజన్ డిజిటల్ మీడియా టెక్నీషియన్స్, వర్కర్స్ ఫెడరేషన్, మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో శుక్రవారం ఉచిత నేత్ర కాటరాక్ట్ వైద్య శిబిరాన్ని సినీనటుడు అలీ ప్రారంభించారు. చెన్నైకి చెందిన శంకర్ నేత్రాలయ వైద్య బృందం కార్మికులకు పరీక్షలు నిర్వహించి, అద్దాలు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కాటరాక్ట్ సమస్య ఉన్న వారిని చెన్నైకి తీసుకెళ్లి ఆపరేషన్‌లు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ పేద కార్మికులకు బాసటగా నిలిచేందుకు యూనియన్‌లు, ఫెడరేషన్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేష్, ప్రధానకార్యదర్శి పి.విజయ్‌కుమార్, కోశాధికారి కె.నరేందర్‌రెడ్డి, ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబల సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు రమేష్, సంపత్, సలహాదారులు పి.మురళి, నర్సింగ్‌రావు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందితకు ఘననివాళి



లాస్య నందితకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు పి.ఎల్.శ్రీనివాస్



దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

తిరుమలగిరి ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యురాలు లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కంటోన్మెంట్ బోర్డు వార్డ్-7 మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్, ప్యారసాని భాగ్యశ్రీల ఆధ్వర్యంలో లాల్‌బజార్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె అర్ధాంతరంగా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం అన్నారు. ఆమె మరణం పట్ల సంతాపం ప్రకటిస్తూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని బోర్డు మాజీ సభ్యులు అన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలు

బహుళ అవకాశాలు పొందుతున్నారు

- జైళ్ళ శాఖ డీజీ డా.సౌమ్య మిశ్ర



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సౌమ్య మిశ్రా

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : సాంకేతిక యుగంలో మహిళా పారిశ్రామికవేత్తలు బహుళ అవకాశాలను పొందుతూ, అలాగే సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారని రాష్ట్ర జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డా.సౌమ్యమిశ్రా అన్నారు. వెస్ట్ మారేడ్‌పల్లిలో శుక్రవారం విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో 'సాంకేతిక యుగంలో మహిళా పారిశ్రామిక వేత్తల సాధికారిత' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు.

ముఖ్య అతిథిగా హాజరైన సౌమ్యమిశ్ర ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... దీనికి పరిష్కారంగా మహిళలను సాంకేతికంగా నిపుణులుగా తీర్చిదిద్దుతూ చట్టాలలో మార్పులు చేయాల్సిన ఆవశ్యకత గురించి ఆకాంక్షించారు. అంతకుముందు విజ్ఞానజ్యోతి కార్యదర్శి శేషగిరిరావు మాట్లాడుతూ.... రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందుగానే పారిశ్రామిక వేత్తల సాధికారితపై జాతీయ సదస్సును నిర్వహించడం ఆనందకరమైనదన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వి.రాజశేఖర్, మాజీ ముఖ్యకార్యదర్శి డాక్టర్ డి.యస్.రావు, విజ్ఞానజ్యోతి సంస్థల అధ్యక్షులు డి.సురేష్‌బాబు, కళాశాల అధ్యక్షులు డాక్టర్ విజయ్‌ప్రసాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ శ్రీరాములుతో పాటు, పలువురు విద్యావేత్తలు, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఎఫ్‌సీ తనిఖీలను వాయిదా వేయండి

- జేఎన్‌టీయూ వీసీకి వినతి



మాట్లాడుతున్న వీసీ నర్సింహారెడ్డి, వేదికపై రెక్టార్, రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ గ్రాడ్యుయేట్లకు ఇండస్ట్రీల్లో డిమాండ్ ఎక్కువగా ఉన్నందున, తమ కళాశాలల్లో బోధనా సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని పలు ఫార్మసీ కాలేజీల యాజమాన్య ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలతో జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కొన్ని కళాశాలల చైర్మన్లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. నిబంధనలకు అనుగుణంగా బోధనా సిబ్బందిని నియమించుకునేందుకు మరో రెండువారాల గడువు ఇవ్వాలని, నియామకాలు పూర్తయ్యే వరకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీలను వాయిదా వేయాలని వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డికి విజ్ఞప్తి చేశారు. వీసీ మాట్లాడుతూ.. యాజమాన్యాల సూచనలను, ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

సమావేశంలో యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఆడిట్ సెల్ అధికారులు తారాకళ్యాణి, రవీంద్రరెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

అనాథ చిన్నారుల కోసం లైబ్రరీ



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర శిశు మహిళాభివృద్ధి శాఖ డైరెక్టర్ నిర్మల క్రాంతి, హెచ్‌పీఎస్ విద్యార్థిని ఆకర్షణ సతీష్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): అనాథ పిల్లలకు కూడా విజ్ఞానాన్ని అందించాలనే తపనతో ఏడో తరగతి విద్యార్థిని గ్రంథాలయాన్ని స్థాపించింది. ఇరుగుపొరుగు, తోటి విద్యార్థుల వద్ద నుంచి సేకరించిన వందలాది పుస్తకాలతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న ఆకర్షణ సతీష్ యూసుఫ్‌గూడ శిశు, మహిళా సంక్షేమ శాఖలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం శుక్రవారం శాఖ డైరెక్టర్ నిర్మల క్రాంతి ప్రారంభించారు. ఆకర్షణసతీష్ హైదరాబాద్, తమిళనాడులో ఇలా సేకరించిన పుస్తకాలతో తొమ్మిది గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మచ్చబొల్లారం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): తీర్థయాత్రలకు వెళ్లి కారు ప్రమాదానికి గురైన సంఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. టెంపుల్ అల్వాల్‌లో నివాసం ఉండే 5గురు స్నేహితులు ఈనెల 13వ తేదీన తీర్థయాత్రకు బయలుదేరగా 17వ తేదీన రామేశ్వరం వద్ద వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన సంఘటనలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా నలుగురు గాయాలతో మధురైలోని మీనాక్షి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వీరిలో తీవ్రంగా గాయపడ్డ బి.రాజారెడ్డి శుక్రవారం మృతి చెందాడు. గజ్వేల్ దగ్గర డిలాల్‌పూర్ గ్రామానికి చెందిన రాజారెడ్డి 20 సంవత్సరాల నుంచి టెంపుల్ అల్వాల్‌లో రెడ్డి ఫొటో స్టూడియో నడిపేవాడు.. టెంపుల్ అల్వాల్‌లో వెంకటేశ్వర కిరాణా షాపు, రెడ్డి ఫొటో స్టూడియో రెండూ కూడా ఒకే చోట ఉంటాయి శ్రీనివాస్, రాజారెడ్డి ఇద్దరు కూడా మంచి స్నేహితులు. అందరితో కలివిడిగా ఉండే వీరు మళ్లీ తిరిగిరారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

3న నెక్లెస్ రోడ్డులో ఎల్లో రిబ్బన్ రన్-2024



మార్చి 3న నెక్లెస్ రోడ్డులో జరుగనున్న ఎల్లో రిబ్బన్ రన్ పోస్టరును ఆవిష్కరిస్తున్న సినీనటి రాశీ సింగ్,నటుడు శివ,డాక్టర్ వీమీ బింద్రా తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొదటిసారిగా ఎండోమెట్రియోసిస్ వ్యాధిపై అవగాహన కల్పించడానికి మార్చి 3న నెక్లెస్ రోడ్డులో 5 కిలోమీటర్ (టైండ్), 3, 5 కిలోమీటర్ల (ఫన్ రన్)జరుగనుంది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ రన్‌లకు సంబంధించిన పోస్టర్‌ను, టీషర్టులను బీజేపీ విమెన్ పాలసీస్ విభాగం జాతీయ ఇన్‌చార్జి, ఫ్యూచరిస్టిక్ సిటీస్ ప్రెసిడెంట్ కరుణా గోపాల్, సినీనటి రాశీసింగ్, నటుడు శివ కందుకూరి, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ వీమీ బింద్రా, గైనకాలజిస్టులు డాక్టర్ సి.అర్చనారెడ్డి, డాక్టర్ శ్వేత ఆవిష్కరించారు.మధుమేహం, ఉబ్బసంలాగానే సాధారణంగా వచ్చే వ్యాధి ఎండోమెట్రియోసిస్ అని డాక్టర్ వీమీ బింద్రా అన్నారు. సగటున 10మంది మహిళల్లో ఒకరు, దేశంలో సుమారు 4.2 కోట్ల మంది మహిళలు ఈ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజయ సంకల్పయాత్ర



సమావేశంలో నాయకులతో కార్పొరేటర్ సునీత యాదవ్

మౌలాలి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపటి నుంచి మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి నుంచి ప్రారంభం కానున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): బీజేపీ విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల బీజేపీ అధ్యక్షులు కక్కిరేని హరీష్, బండారు వెంకట్ రావు తెలిపారు. శనివారం నల్లపోచమ్మ ఆలయం వద్ద నిర్వహించే కార్నర్ మీటింగ్‌లో బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొంటారని వారు వెల్లడించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సెక్రటరీగా నియామకమైన ప్రొ.శ్రీరామ్ వెంకటేశ్‌ను శుక్రవారం తెలంగాణ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డా.పరశురామ్, అంబటి శ్రీనివాస్, కాంతరెడ్డి, వెంకటేశ్వర్లు, మోహన్, విజయ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



మార్కండేయ ఆలయం

నేటి నుంచి అడ్డగుట్టలో మార్కండేయ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట కమ్యూనిటీ హాలు వెనుక వైపు ఉన్న అడ్డగుట్ట మార్కండేయ సహిత శివ పంచాయతన విగ్రహ శిఖర ధ్వజ స్తంభ యంత్ర ప్రతిష్ఠ మహోత్సవాలు ఈనెల 24 నుంచి 28 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని మార్కండేయ దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డు సంతోష్, ప్రధాన కార్యదర్శి చిలివేరి రామకృష్ణ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అడెపు శ్రీరాములు తెలిపారు. అడ్డగుట్టలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటి రోజు ఉదయం ఆరు గంటలకు ఊరేగింపు శ్రీ జయగిరి లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం, మహీంద్రహిల్స్ నుంచి సాయిబాబా ఆలయం తుకారాంగేట్ బస్టాపు అడ్డగుట్ట ఆలయం వరకు నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ప్రతి రోజు అన్నదానం, 1008 శివలింగాలతో భక్తులచే ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు ఉంటాయని కమిటీ తెలిపింది.

27న గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం

నల్లకుంట, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఈ నెల 27న ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయగానసభలో జరుగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరాం, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ అధికారులు హాజరవుతారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వెయ్యిమంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. జర్నలిస్టులు 15 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.



ఓరియంటేషన్ శిక్షణలో నర్సులు

నిలోఫర్‌లో నర్సులకు ఓరియంటేషన్ శిక్షణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): నిలోఫర్ ఆస్పత్రిలో కొత్తగా విధుల్లో చేరిన నర్సులకు ఓరియంటేషన్ శిక్షణను శుక్రవారం నిర్వహించారు. దాదాపు 192 మంది నర్సులు కొత్తగా ఆస్పత్రిలో చేరినట్లు సూపరింటెండెంట్ ఉషారాణి తెలిపారు. రోగులకు అందించాల్సిన సేవలు, చికిత్స అంశాలపై అవగాహన కల్పించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, పీడియాట్రిక్ నర్సింగ్ కేర్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, నర్సింగ్ అధికారి స్వరూప, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీని కలిసిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో కాంగ్రెస్ నేత సంపత్‌రెడ్డి, తదితరులు

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించండి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం రాష్ట్రంలో క్రైస్తవులపై 18 సంఘటనలు జరిగాయని, ఇవి పునరావృతం కాకుండా చూడాలని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పలువురికి విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సంపత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ భరత్‌రెడ్డి, జాన్ కెనడీల ఆధ్వర్యంలో యునైటెడ్ ఇండియన్ క్రిస్టియన్ జేఏసీ జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్, దళిత క్రైస్తవ దండోరా నాయకులు కాశీ సతీష్, పీటర్ తదితరులు శుక్రవారం ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసి తమకు జరుగుతున్న అన్యాయాలపై వివరించారు. జొన్నాడ గ్రామంలో చర్చి ముందున్న రోడ్డు విషయమై కొందరు మత సంబంధమైన వ్యక్తులు వచ్చి చర్చిని ధ్వంసం చేశారని, సభ్యులపై దాడికి పాల్పడ్డారని గుర్తుచేశారు. కందుకూరులో ఇద్దరు పాస్టర్లను అమానుషంగా కొట్టిన విషయం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు అన్యాయం జరగడంపై విచారించి, నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇక మీదట క్రిస్టియన్లపై దాడులు జరగకుండా చట్టాలను కఠినతరం చేయాలని కోరారు. ఇందులో క్రైస్తవ సంఘాల పెద్దలు ముల్కల భాస్కర్, సరోజ, పలు చర్చిల పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు ఉన్నారు.

పోలీసు విధులు గర్వకారణం

టీఎస్ఎస్‌పీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా

యుసుఫ్‌గూడ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరి భద్రత కోసం సమాజంలో శాంతి కోసం నిరంతరం పోలీసులు శ్రమిస్తుంటారని, పోలీసు విధులు గర్వకారణం అని టీఎస్ఎస్‌పీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా అన్నారు. యూసుఫ్‌గూడలోని ప్రథమ పటాలంలో శుక్రవారం ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వాతిలక్రా మాట్లాడుతూ పోలీసు బాధ్యత ఎంతో గర్వకారణమైనదని, మనం వేసే ప్రతి అడుగూ సమాజ శ్రేయస్సు కోసమేనని, ఇందు కోసం ఎన్ని రకాల ఆటంకాలు ఎదురైనా వెనుకంజ వేయకూడదని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ బాధ్యతలను గుర్తెరిగి, విధులను నిర్వర్తించాలన్నారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులుగా నియమితులైన సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్‌పీ డీఐజీ సిద్ధిఖీ, యూసుఫ్‌గూడ ప్రథమ పటాలం కమాండెంట్ పి.మురళీకృష్ణ, అడిషనల్ కమాండెంట్ నరేందర్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్స్ కేపీ.సత్యనారాయణ, బి.జవహర్‌లాల్, ఆర్ఐలు ధర్మారావు, శంకర్, జాఫర్, రవీందర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.